పల్లవి- అంతయు నీవె హరిపుండరీకాక్ష
చెంతనాకు నీవె శ్రీ రఘురామా ॥ ॥ అంతయు ॥

చరణం-1 కులమును నీవే గోవిందుడా, నా
కలిమియు నీవే కరుణానిధీ
తలపును నీవే ధరణీధరా నా
నెలవును నీవే నీరజనాభా ॥ ॥ అంతయు ॥

చరణం-2 తనువును నీవే దామోదరా నా
మనికియు నీవే మధుసూధనా
వినికియు నీవే విట్టలుడా నా
వెనక ముందు నీవే విష్ణుదేవుడా ॥ ॥ అంతయు ॥

చరణం-3 పుట్టుగు నీవే పురుషోత్తమా కొన
నట్ట నడుము నీవే నారాయణా
యిట్టె శ్రీ వేంకటేశ్వరుడా నాకు
నెట్టన గతి యింక నీవే నీవే ॥ ॥ అంతయు ॥